శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండండి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రానున్న భారీ వర్షాలకు నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి విపత్కర పరిస్థి తులనైనా ధీటు గా ఎదుర్కొ నేందుకు సిద్ధంగా ఉం డాలని కమిషనర్ డి.హరిత ఆదే శించారు. రెండవ శనివారం, ఆదివారపు సెలవు దినాలను కూ డా నిధుల నిర్వహణకు అధికారులు, సిబ్బంది హాజరు కావాలని ఆదే శిస్తూ, అత్యవసర ఉత్తర్వులను కమిషనర్ గురువారం జారీ చేశారు. రానున్న భారీ వర్షాల సూచనల నేపథ్యంలో కార్పొరేషన్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి బాధితుల నుంచి సమాచారం తెలుసుకుని వెంటనే స్పందించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. వర్షాల నేపథ్యంలో స్థానికంగా సమస్యలు ఏర్పడితే 18004251113,0861 2301541 నెంబర్లకు సమాచారం అందించి నగరపాలక సంస్థ నుంచి తగిన సహాయం పొందాలని కమిషనర్ సూచించారు. నగర వ్యాప్తంగా 13 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అధికారుల ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలి పారు. పాదచారులు, వాహన చోదకులకు ఎలాంటి అసౌకర్యంకలగకుండా అన్ని ప్రధాన ప్రాంతాలలో అధికా రులు పర్య వేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలు భారీ వృక్షా లు, హోర్డింగులు సమీపంలో నిలవడం, వాహనాలు పార్క్ చేయడం, విద్యుత్ స్తంభాలను చేతితో తాక డం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని కమిషనర్ సూచించారు. నగరపాలక సంస్థ లోని అన్ని విభాగాలఅధికారులు,ఇండోర్, ఔట్‌డోర్ సిబ్బంది,సచివాలయ సెక్రటరీలకు సెలవులు రద్దు చేస్తున్నామ ని, అత్యవసర సేవలు అందించేందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణాల్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలి



**కావలి, డిసెంబరు 8 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాకరంగా చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణాల్ని త్వరితగతిన పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేసి సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని బుడమగుంట నాలుగు ఎకరాల లేఅవుట్‌లో ఇళ్ళ నిర్మాణాల్ని గురువారం మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి పరిశీలించారు. లబ్ధిదారులైన మహిళలతో ఆయన మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబులు జగనన్న ఇళ్లను వెంటనే పూర్తి చేసి లబ్దిదారుల చేత గృహ ప్రవేశం చేయించాలన్న ఆదేశాల మేరకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లక్షా 80 వేలు నిధులు అందజేస్తుందన్నారు. అదనంగా మెప్మా డిపార్ట్‌మెంట్ వారు 35 వేల రూపాయలు బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నారన్నారు. అందుచేత లబ్దిదారులు వారి ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ నెల 21వ తేది గృహ ప్రవేశం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో గట్టుపల్లి వి.ఆర్.ఒ మృతి



**జలదంకి,డిశంబర్8,ప్రభాతవార్త:** విధులలో నిమగ్నమై వుండగా వి.ఆర్.ఒ తీవ్రగుండెపోటుకుగురై ఆకశ్మిక మృత్యువాత పడిన సంఘటన రెవెన్యూ సిబ్బందిని కలసివేసింది.ఈదురదృష్టకర విషాదం గురువారం జలదంకిలో చోటు చేసుకుంది.రెవెన్యూ కార్యాలయ వార్గాల కథనం మేరకు మండలపరిధిలోని గట్టుపల్లి వి.ఆర్.ఒ నాగరాజు (44) విధులలో భాగంగా ఉదయం తహసిల్‌దార్ కార్యాలయానికి విచ్చేశాడు.అయితే విచ్చినప్పటినుంచి తనకు ఆరోగ్యం నలతగావుందని తోటి వారితో చెప్పి భాధపగుతున్నాడు.మద్యాహ్నావేళ అందరూ భోజనానికి ఉపక్రమిస్తూకూడా తినమని బ్రతిమాలారు.అయినప్పటికి బాగ లేదు కుటుంభసభ్యులకు పోన్ సమాచారమిచ్చాను ఆసుపత్రికి వెళుతున్నానని వి.ఆర్.ఎతోడుగా తన ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు.స్తానిక పెద్దచెరువు సమీపాన గట్టుపల్లి కూడలికి చేరుకోగానే భార్యవిచ్చేసింది.దీంతో ఆమె మాట్లాడించే ప్రయత్నంచేసేలోపే వాహనంనుంచి క్రిందపడిపోయాడని చెపుతు న్నారు.వెంటనే భార్య,కొందరు స్తానికులు కంగారుపడి 108 అంబులెన్సుకు సమాచారమిచ్చారు.ఆలస్యమవుతుందని ఆటోలో తరలించే ప్రయత్నం చేశారు.జమ్మలపాళెం జలదంకి మద్యకు వెళ్ళేసరికి అంబులెన్సు రాగా అందులో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు వైద్యులు పరీక్షించి మృతిచెందారని దృవీకరించడంతో రెవెన్యూవార్గాలలో విషాదచాయలు అలుముకున్నాయి.సమాచారం అందుకున్న తహసిల్‌దార్ పద్మావతి పిప్యూటి తహసిల్‌దార్ భరత్,ఆర్.ఐ శ్రీజలతోపాటు వి.ఆర్.ఒలు హటాహుటిన ఆసుపత్రికి తరలి డాక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకొని విషదవదనంలో మునిగిపోయారు.కొద్దిసేపటి వరకు తమతోవుండి ఇంతలోనే ఇలా అంటూ బాదాతప్త హృదయాలతో వెనుదిరిగారు.కాగా గత రెండు రోజులక్రితమే మండల వి.ఆర్.ఒల సంఘ అధ్యక్షుడుగా నాగరాజు ఎన్నికకాబడడాన్ని వి.ఆర్.ఒలు గుర్తుచేసుకుంటుండడం విశేషం మృతదేహాన్ని ఆయన స్వగ్రామమైన వింజమూరుకు తరలించారు.



## అభివృద్ధి ప్రణాళికా శిక్షణ పూర్తి

చేజర్ల, డిసెంబర్8ప్రభాతవార్త: గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు చేజర్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో రెండురోజులపాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలు పూర్తయ్యాయని ఎంపిడిఒ ఎన్.విజయలలిత పేర్కొన్నారు. 2023 -24 సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీలను ఎలా అభివృద్ధి చేయాలన్న విషయమై సర్పంచ్, ఎంపిటిసిలు సచివాలయ సిబ్బందికి శిక్షణనిచ్చామన్నారు. గ్రామాల్లో అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని ఆమె కోరారు. ఇఒపిఆర్‌డి బిల్లు రామయ్య, సర్పంచ్‌లు , ఎంపిటిసిసభ్యులు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి కలిగిన ప్రతి ఒక్కరికి శాశ్వత హక్కు పత్రాలు



**వెంకటాచలం డిసెంబర్ 8 ప్రభాతవార్త** భూమి కల్గిన ప్రతి ఒక్క రైతుకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత భూ హక్కు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమగ్ర భూ సర్వేకు శ్రీకారంచుట్టడం జరిగిందిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.మండల పరిదిలో ఎర్రగుంట వద్ద ఉన్న కమ్యూనిటీ హాల్లో నిర్వహించి వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష, కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ రోణంకి,కూర్మనాధ్‌తో కలిసి మంత్రి కాకాణిగోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ సుదీర్ఘ పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దారిపోడువునా రైతులు భూ సమస్యలపై ఎక్కువ అర్జీలు రావడంతో ప్రభుత్వ అదికారంలో వస్తే రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శాశ్వత హక్కులు పత్రాలు అందజేస్తామని బరోసా ఇచ్చారు.దీంతో అదికారంలోకి రాగనే ఈ పటదకానికి శ్రీకారం చుట్టారన్నారు.దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పటి వరకు సర్వే నిర్వహించలేదని,ప్రతి రైతుకు చెందిన భూమిని డ్రోన్‌పై ఓఆర్ఐ, ఇమేజ్, అక్షాంశాలు రేఖాంశాల ఆదారంగా అత్యాదునికి టెక్నాలజీతో సర్వే చేసి ఖచ్చితమైన కొలతలు హద్దులతో భూ రికార్డులు తయారు చేసి,డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి రైతుకు శాశ్వత భూ హక్కు పత్రాలు అందజేయటం జరుగుతుందన్నారు.రికార్డులు లేవు,కనిపించడంలేదుని అనే మాటలు ఇనిపించకుండా భవిష్యత్తులో వివాదాలకు తావు లేకుండా భూములకు సంబందించిన పూర్తి వివరాలు సెకన్లలో అన్‌లైన్‌లో చూసుకునేల్లా రీ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.అగ్రిమెంట్,సాదా బైనమా, భూములకు సంబందించిన అనుభవదారులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో 6570,మంది రైతులకు చెందిన 36 వేల ఎకరాలు రీ సర్వే చేసి శాశ్వత భూ హక్కు పత్రాలు అందజేయనట్లు మంత్రి వెల్లడించారు.

రీసర్వేతో జిల్లాలో వివాదరహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదుమండలాలు రైతుల కు భూహక్కు పత్రాలను మంత్రి కాకాణి,జేసి కూర్మనాద్ చేతులు మీదగాఅందజేశారు.ఈ కార్యక్రములో ఐదు మండలాలు తహశీల్దార్‌లు ,ఎం పీడివోలు,మండల అద్యక్షులు,తదిరులు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో
## శ్రీప్రసన్నుడి గరుడసేవలో మంత్రి కాకాణి,ఎం.పి ఆదాల





**బిట్రగుంట,డిశంబర్8,ప్రభాతవార్త:**బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్తానంలో గురవారం రాత్రి పౌర్ణమి గరుడసేవ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ ,మార్కెటింగ్ శాఖామంత్రి కాకాణి.గోవర్దనరెడ్డి,నెల్లూరు ఎం.పి ఆదాల ప్రభాకరరెడ్డి,కావలి ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలసి పాల్గొన్నారు .కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచనలతో టి.టి.డి తరహాలో ప్రతినెలా పౌర్ణమి తిధినందు శ్రీవారి గరుడసేవ మహోత్సవం నిర్వహించ తలపెట్టిన సంగతి విధితమే అందులో భాగంగా తొలిసారి పౌర్ణమి గరుడసేవ మ హోత్సవాన్ని మంత్రికాకాణి తన చేతుల మీదుగ ప్రారంభించారు.ఈకార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన మంత్రి కాకాణి.గోవర్దనరెడ్డి,ఎల్లూరు ఎం.పి ఆదాల. ప్రభాకరరెడ్డి,కావలి ఎం.ఎల్.ఎ రామిరెడ్డి.ప్రతాపకుమార్‌రెడ్డికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి,కార్యనిర్వహణాదికారి ఎ.రాధాకృష్ణ పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఈఉత్సవం ప్రారంభం ముందు మంత్రి కాకాణి,ఎం.పి ఆదాల,ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాపకుమార్‌రెడ్డి దేవస్తానంలో శ్రీశ్రీవారు,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గరుడసేవ మహోత్సవం కన్నులపండుగగా అత్యంత వైభవంగా జరిగింది.దేవస్తానంలో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు టి.టి.డిసాంప్రదాయాలను ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హయాంలో ప్రవేశపెట్టడం ఈప్రాంతవాసులకు సాక్షాత్తు కలియుగదైవాన్ని అన్ని ఆర్జితసేవలతో భక్తులను పునీతులను చేశారని ప్రశంశించారు.దేవాదాయశాఖ అధికారులు,నియోజకవర్గంలోని వై.సి.పినేత లు,అధికారులు ,అనదికారులు పాల్గొన్నారు.



## సర్వేపల్లి నియోజకవర్గంలో స్మశానాలకు దారులు కరువు

**తోటపల్లిగూడూరు,డిసెంబరు 8 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాలలో స్మశానాలకు పోయేదారిలేక వసతులు లేక అవస్థలు పడుతున్నారని నియోజకవర్గ జనసేన నేత బొబ్బేపల్లి సురేష్ విమర్శించారు.గురువారం మండలంలోని చిన్న చెరుకూరు గ్రామంలో పర్యటించి గ్రామస్తుల నుంచి సమస్యలు తెలుసుకున్నా రు.చిన్నచె రుకూరుతో పాటు ముంగలదొరువు తదితర గ్రామాలలో స్మశాన వసతులు లేకపోవడాన్ని ఈసంధర్భంగా ప్రస్తావించారు.రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి రెండు ధఫాలుగా శాసన సభ్యుడిగా ఎన్నికైనప్పటికి స్మశానాల పరిస్థితి ఆద్వాన్నంగా ఉందని పేర్కొన్నారు.చిన్నచెరుకూరు చెరువులో కేటాయించిన రెండెకరాల స్థలాన్ని వెంటనే అభివృద్ధి చేసి రోడ్డు మార్గం కల్పించాలని లేనిపక్షంలో తమపార్టీ ఉద్యమించాల్సిన అవసరం వస్తుందని హెచ్చరిం చారు. జనసేన మండల అధ్యక్షులు సందీప్,రహీం ,శ్రీహరి ,రెహమాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గిట్టుబాటు ధర కల్పించడమే సీఎం కర్తవ్యం

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రధాన కర్తవ్యమని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ధాన్యం సేకరణపై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి కాకాణి మాట్లాడుతూ రైతులకు సంబంధించి ధాన్యానికి కనీస మద్ధతు ధర ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రతిపక్షానికి చెందిన కొందరు వ్యక్తులు ధాన్యం సేకరణపై పరిజ్ఞానం లేకుండా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. కొన్ని పత్రికలు పని గట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లే విధంగా కథనాలు ప్రచురిస్తున్నాయని ఆరోపించారు. రైతులు పండించే ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా కనీస మద్ధతు ధర కల్పిస్తుందన్నారు. ధాన్యం సేకరణకు ఎటువంటి లక్ష్యం లేదని స్పష్టం చేస్తూ ప్రకటనలు చూసి రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యం సగటు ఉత్పత్తి 13 నుంచి 14 లక్షల టన్నుల వరకు జరిగిందని గణాంక శాఖ లెక్కల ద్వారా తెలుస్తోందని వివరించారు. ఈ గణాంకాల వివరాలను రాష్ట్ర మంత్రివర్గంతో పాటు అందరికీ కూడా పంపించడం జరిగిందన్నారు. ధాన్యం ఉత్పత్తి పెరుగుతున్నప్పుడు సేకరణ ఎందుకు తగ్గిస్తున్నారని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. అయితే రైతులు పండించిన ధాన్యానికి బహిరంగ మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేకపోతే ప్రభుత్వం జోక్యం అవసరం ఉంటుందని స్పష్టం చేశారు. బహిరంగ మార్కెట్‌లో ధాన్యానికి గిట్టుబాటు ధర పడిపోకుండా నిలబెట్టడానికి కనీస మద్ధతు ధర కల్పిస్తోందన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో రెండో పంటగా ఎడగారు పంట ధాన్యానిన బాగా వేశారన్నారు. ఏ ఒక్క రైతు కూడా ధాన్యం సేకరణకు ప్రభుత్వం దగ్గరకు రాలేదని అందుకు కారణం వారికి బహిరంగ మార్కెట్‌లో బాగా ధర లభించడమేనని గుర్తు చేశారు. ధాన్యం ఎంత దిగుబడి వచ్చినా దానికి అనుగుణంగా సేకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గతంలో కరువు విలయతాండవం చేయడంతో పంటలు సరిగా పండలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో కరువు లేదని, వర్షాలు బాగా కురిసి జలాశయాలు నిండుకున్నాయన్నారు. పౌరసరఫరాల సంస్థలో 2017లో పాత రికార్డులు తగలబెట్టారన్నారు. ఆ కాలం నాటి అక్రమాలు వెలుగులోకి వచ్చాయన్నారు. వాటిపై విచారించి నిగ్గు తేల్చడానికి ఏసీబీకి అప్పగించామని తెలిపారు. గత ప్రభుత్వానికి రైతుల పట్ల శ్రద్ధ లేదని మిల్లర్లకు అనుకూలంగా వ్యవహరించిందని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో ఎక్కడా అవినీతికి చోటు లేకుండా ఈ పంట విధానాన్ని తెచ్చామని పేర్కొన్నారు. పారదర్శకంగా నియమానుసారంగా రైతు పేరుపై పండించిన పంట ప్రకారం ధాన్యం సేకరణ చేస్తున్నామని, రైతులకు 43,970 కోట్ల రూపాయలు అందిస్తామని చెప్పలేదని, వారు ఇబ్బందులకు పడకుండా అన్ని విధాల సహకారం అందిస్తామని, అలాగే వారికి అండగా నిలుస్తామని



చెప్పామన్నారు. గతంలో లారీ యజమానులు, మిల్లర్లు రైతులను దోచుకునేవారని, నేడు తమ ప్రభుత్వం బాధ్యత తీసుకుని వినూత్నమైన విధానంలో రైతులకు అవగాహన కల్పించి దళారులను పక్కన పెట్టి మిల్లర్ల దగ్గర కాకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించడం జరుగుతుందన్నారు. వే బ్రిడ్జిలలో తూకాలు వేసుకుంటూ రవాణా, కూలీల చార్జీలు భరించడంతో పాటు గోనె సంచులు ఉచితంగా అందజేస్తూ రైతులకు అండగా మా ప్రభుత్వం ఉంటుందన్నారు.

## ఘనంగా హజరత్ సయ్యద్ అలీషా ఖాదరి గంధ మహోత్సవం



నెల్లూరు టౌన్, డిసెంబరు 8, ప్రభాతవార్త: నెల్లూరు నగరంరైల్వేస్టేషన్ సమీపంలోని రంగనాయకులపేట గేటు వద్ద వెలసియున్న హజరత్ సయ్యద్ అలీషా ఖాదరి సోమి 113వ గంధ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. రంగనాయకులపేట పులిబొమ్మ షకీర్ల చావడి నుంచి గంధం బయలుదేరి పెద్ద మసీదు వరకు వెళ్లి తిరిగి రైల్వే ట్రాక్ వద్ద ఉన్న మోదీన్‌షా వలి తాత గారి దర్గాలో పూలచందర్ సమర్పించి ఫాతెహా చేసి తిరిగి సయ్యద్ అలీషా దర్గాకు చేరుకున్నారు. ఈ గంధము ఊరేగింపుగా బయలుదేరి ఫకీర్ల గానాలాపంతో బాజా భజంత్రీల నడుమ వైభవంగా నిర్వహించారు. భక్తులు ఈ గంధ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దర్గా పీఠాధిపతి సయ్యద్ షబ్బీర్ హాసన్ పీరా ముర్జద్ సలాము షిజరా ఫతేహా చేసి దర్గాకు వచ్చు భక్తులకు స్వామి వారి గంధ ప్రసాదములు పంపిణీ చేశారు.

## రైతులకు శిక్షణ ఇచ్చిన శాస్త్రవేత్తలు



సంగం డిసెంబర్ 8 ప్రభాతవార్త: సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో వ్యవసా యాధి కారులు ,శాస్త్రవేత్తలు సహాయ వ్యవసాయ సంచాలకులు సి మారుతిదేవి వ్యవసాయాధికారులు వెంగారెడ్డిపాళెం, తరుణవాయి గ్రామాలలో పొలాలను పరిశీలించారు.వరిపంటలో వాడవల్సిన సమగ్ర ఎరువుల యాజమా న్యంలో భాగంగా పచ్చరొట్ట పైర్లు గురించి,జీవన ఎరువులైనటువంటి అజిల్లా ,అజోస్పైరిల్లమ్, పాస్ఫో బ్యాక్టీరియా వాటి గురించి వివరించారు. అలాగే రసాయనిక ఎరువులను వాడే విధానం, నత్రజని ఎరువ లను మూడు సమాన భాగాలుగా ,భాస్వరం,ఎరువులను దుక్కిలోను పోటాష్ ఎరువులను రెండు సమాన భాగాలు వేసుకోవాలని రైతులకు సూచించారు.ఏరువాడ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సురేఖాదేవి వరిపంటలో పురుగులు మరియు తెగుళ్ల యాజమాన్యం కొరకు చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలను వివరించారు. వేసవిలో దుక్కులు,విత్తన శుద్ధి ప్రాముఖ్యత, విత్తన ఎంపిక, బుట్టల ప్రాముఖ్యత,వేపనూనె ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీహరి, వెంగారెడ్డిపాళెం గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## జీపిడిపి శిక్షణా తరుగతులు



**ఉదయగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ అధ్యక్షతన జీపిడిపి ట్రైనింగ్ నిర్వహించారు.ఈకార్యక్రమానికి మండల పరిధిలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతు గ్రామాల అభివృద్ధికి 9 విధానాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పేదరికం లేని మెరుగైన జీవనోపాధుల గ్రామం ఆరోగ్య కరమైన గ్రామం ,పిల్లల స్నేహపూర్వక గ్రామం,నీటి సమృద్ధి కల్గిన గ్రామం, పరిశుభ్రమైన హరిత గ్రామం,స్వయం సమృద్ధితోమౌళిక సదుపాయాలు గల గ్రామ ం, సామాజిక న్యాయం మరియు సామాజిక భద్రత కలిగిన గ్రామం సుపరిపాలన కలిగిన గ్రామం మహిళ స్నేహపూర్వకగ్రామం ఈఅంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు.ప్రతి ఒక్కరు గ్రామాలలో ఆయాశాకలకు సంబంధించి పేర్కొనబడిన విధివిధానాలను అమలు అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.

## ఆదరణ కేంద్రానికి వితరణ



**బిట్రగుంట, డిసెంబరు 8 ప్రభాతవార్త:**బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి నాగులవరం గ్రామానికి చెందిన కాంద్ర సతీష్‌నాయుడు 15 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు వితరణగా ఇవ్వగా వాటిని మండల విద్యాశాఖాధికారి జయంతిబాబు అందజేశారు. భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎంఇవో మాట్లాడుతూ దాత దాతృత్వం వల్ల అనాథ బాలలు, వృద్ధులకు భోజనానికి నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేయడం అభినందనీయమన్నారు. ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావు మాట్లాడుతూ కాంద్ర సతీష్‌నాయుడు గత మూడేళ్లుగా ప్రతి నెల నిత్యావసర సరుకులు అందజేసి సహాయ పడుతున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన జాగృతి వేదిక అధ్యక్షులు బాపట్ల వెంకటపతి, కనకయ్య, మాలమహాసేన నేత పైడి హర్ష,జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సహకరించాలి



**కోవూరు,డిసెంబరు 8 ప్రభాతవార్త :** గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ, అనుమానిత వ్యక్తులు గానీ తచ్చాడుతుంటే వెంటనే అటువంటి వారి సమాచారాన్ని సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు చేరవేయాలని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో మహిళా పోలీసులు పలు విషయాలపైప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టామన్నారు. నేరచరిత్ర కలిగిన వారు , ఇటీవల జైలు నుంచి విడుదలైన వారిపై కూడా ప్రత్యేక నిఘా పెట్టాలని ఇదివరకే వారికి ఆదేశాలు ఇవ్వండ జరిగిందన్నారు.అదేవిధంగా ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమైన దృష్ట్యా ఎవరైనా ఇళ్లకు తాళాలు వేసిబయట ప్రాంతాలకు వెళ్లే వారు సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. దీని వలన ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం కూడా ఉందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం విజిబుల్ పోలీసింగ్‌ను నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## రాజ్యాం రూపకర్తకు ఘన నివాళులు




**కోవూరు,డిసెంబరు 8 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్వాతంత్ర్య స్వరాజ్య సృష్టి కర్త మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అటువంటి మహనీయులను ప్రతి ఒక్కరూఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి,ఎంపీడీవో శ్రీహరి,ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ ఎస్. నరసింహులురెడ్డి,జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, డీఆర్‌పీ శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సుస్థిర గ్రామాభివృద్ధిపై వీడియో ద్వారా ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు.

## తుఫాన్‌పట్ల అప్రమత్తంగా ఉన్నండి

**చేజర్ల,డిసెంబర్8ప్రభాతవార్త:** తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్ పేర్కొన్నారు. గురువారం నుంచి ఆదివారం వరకు రెవెన్యూ సిబ్బంది హెడ్‌క్వార్టర్‌లో అందుబాటులో ఉండాలని,కంట్రోల్‌రూమ్ డ్యూటీ వేసిన వారు ఖచ్చితంగా విధుల్లో ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రీహాబిలిటేషన్ సెంటర్‌లను సిద్ధంగా ఉంచుకోవడం , తుఫాన్ గురించి గ్రామాల్లో దండోరా వేయించడం, ట్రాక్టర్లు, ఆటోలు,లారీలు,గజ ఈతగాళ్ళను,బోటుఉన్న వారి వివరాలను సేకరించి అత్యవసర సమయాల్లో ఉపయోగించాలన్నారు. గ్రామ సర్పంచ్, నాయకుల సహకారం తీసుకోవాలన్నారు.కూలిపోయేలా ఉన్న గోడల వద్ద ఎవరూ ఉండవద్దన్నారు. పెన్నానది, వాగులు, వంకల్లోకి ఎవరూ వెళ్ళకూడదని,అధికారులు సెల్‌చార్జర్లు, పవర్‌పాయింట్లు ,రెయిన్‌కోటు, గొడుగులను అవసరాల కోసం సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గురువారం పెన్నాతీర ప్రాంతాల్లోని గ్రామాల్లో దండోరా వేయించామ న్నారు. పెన్నా తీరం వైపు ఎవరూ వెళ్ళకూడదని , గతంలో కురిసిన వర్షాలకు నడిగడ్డ అగ్రహారంలో నీళ్ళురావడంతో బొల్లినేని పవర్‌ప్లాంట్‌కు తరలించామని, అలాంటి పరిస్థితులు ఏక్షణంలో వచ్చినా ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. మండల అధికారయంత్రాంగం సహాయ సహకారాలు అందించేందుకు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## బాధితులకు ఎన్‌ఎస్‌ఆర్ ట్రస్టు చేయూత



**బుచ్చి డిసెంబర్ 8 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు పంచాయితీలోని మంగళవీధికి చెందిన వాలింటరీ రామ తులసి మామ ఈదూరు సుధాకర్ కా న్సర్ వ్యాధితో బాధపడుతుండడంతో చికిత్స నిమిత్తలం కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి 25 వేలు అందజేశారు.అలాగే దామరమడు గ్రామంలోని గాజుల వీధికి చెందిన పవిత్ర నానమ్మ గోళ్ళ రమణమ్మ క్యాన్సర్ వ్యాధితో బాదపడుతుండగా ఎన్‌ఎస్‌ఆర్ ట్రస్టు ద్వారా 25 వేల రూపాయాలు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యేకి ప్రతే ్యకంగా ధన్యవాదాలు తెలిపారు.

## పుట్టు దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు




**కావలి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** కావలి పట్టణ ముసునూరు వినాయక కాలనీలో పుట్టు దివ్యాంగులకు గురువారం నిత్యావసర సరుకులు అందజేశారు. కావలి సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా పొదిలి నివాసులు సాయి అనిల్‌కుమార్, బిందు, కనకదుర్గాంబ, హనుమంతరావులు రెండు నెలల సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం, 1200 రూపాయల నగదు అందజేశారు. పుట్టు దివ్యాంగులైన అంకమ్మరావు, శ్రీనులు ఈ వస్తువుల్ని అందుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిని అంతమొందించేందుకు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



**కావలి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న అవినీతిని అంతమొందించేందుకు చట్టాలపై అవగాహన పెంపొందించాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు యం.మాలకొండారెడ్డి పిలుపునిచ్చారు. కావలి పట్టణ పాతవూరు మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో అవినీతి వ్యతిరేక చట్టాలపై గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అవినీతి నిరోధక చట్టాలను పటిష్టంగా అమలు చేసేందుకు అందరు పాటుపడాలన్నారు. ప్రపంచ అవినీతి వ్యతిరేక స్ఫూర్తితో అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలన్నారు. ఈ సదస్సులో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సి.బి.మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి అవినీతిని నియంత్రించేందుకు పాటుపడాలని కోరారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి




**నెల్లూరు టౌన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని ఓవెల్ 14 స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన పీఆర్‌వో, ఇందుకు సహకరించిన స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ప్రైమరీ ఇన్‌చార్జ్, క్లాస్ టీచర్‌లపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వీందరినీ వెంటనే అరెస్టు చేయాలని బాధిత బాలిక తల్లిదండ్రులు సవేంద్రబాబు, సుకర్ణ డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సంఘటనపై నవంబరు 12వ తేదీన ఐదో నగర పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, పోలీసులు ఒకరిని మాత్రమే అరెస్టు చేశారని అన్నారు. ఈ సంఘటనపై మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెంటనే స్పందించి జరిగిన అన్యాయంపై తమకు అండగా ఉంటూ పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారని వీరికి తాము ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని వీఆర్‌సీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించాలని పిలిపించి, విద్యార్థి జేఏసీ సంఘ నాయకులు పాల్గొనడం జరిగిందన్నారు. విద్యార్థి జేఏసీ సంఘ నాయకులు మంత్రిపై చేసిన విమర్శలు తమకు ఎటువంటి సంబంధం లేదన్నారు. విద్యార్థి సంఘం జేఏసీ నాయకులు ఓవెన్ 14 స్కూల్ యాజమాన్యానికి అమ్ముడుపోయి, ప్రభుత్వం ద్వారా తమకు జరుగుతున్న న్యాయాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతికి పిలిపించి మోసపూరితంగా మంత్రికి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు ప్రదర్శించారని, ఇందలో తమ ప్రమేయం ఎంతమాత్రం లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.సోమశేఖర్, పి.మహేంద్ర, పి.అలేఖ్య, పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించండి



**సీతారామపురం డిసెంబర్ 8 ప్రభాతవార్త:** గ్రామాలకు అవసరమైన నిధులను కేటాయించుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎంఇఒ మస్తాన్‌వలి,ఇఒపిఆర్‌డి భార్గవిలు సూచించారు.గురువారం స్థానిక మండల పరిషత్‌కార్యాలయం నందు 2023-24 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక తయారిపై మండలంలోని చిన్ననాగంపల్లి ,పబ్బులేటిపల్లి,గుండుపల్లి,మారంరెడ్డి పల్లి ,సీతారామ పురం సింగారెడ్డిపల్లి,అయ్యవారిపల్లి, పంచాయితీలకు సంబంధించి ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఆర్థిక సంవత్సరం నిధులను ఏలా వినియోగించుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార ్యక్రమంలో పిఆర్ఇఇ శ్రీనివాసరాజు,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ జగన్నాథం,డిఎర్‌డిఎ వెలుగు ఎపిఎం సుధాకర్, సీతారామపురం సర్పంచ్ కొడవకంట బాగ్యమ్మ,అధికారులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నెమోనియాపై సర్వే



**ఉదయగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త:**ఉదయగిరి మండల పరిధిలోని కుర్రపల్లి బిసి కాలనీ ఆరోగ్య సిబ్బంది చేపడుతున్నకుష్టువా ్యధి నెమోనియా సర్వేను గండిపాళెం ఆరోగ్య విద్యాధికారి వెంకటసుబ్బయ్య పరిశీలించారు.సిబ్బంది చేపడుతున్న ఎల్‌సిడిసి సర్వేను ఆయన ఆశాకార్యకర్తలు,ఎఎన్‌ఎంలు పకడ్బందిగా నిర్వహించి ప్రతి ఇంటిని సందర్శించి స్పర్శలేని రాగి రంగు మచ్చలను గుర్తించి వారి చిరునామాలను పిహెచ్‌సికి పంపించాలని అన్నారు.5 సంవత్సరాల లోపు చిన్నారులలో నెమోనియా లక్షణాలైనాదగ్గు,జలుబు,ఊపిరి తీసుకోలేక పోవడం పల్స్‌రేటు ఎక్కువగా ఉండడం తీవ్రమైన జ్వరం ఉండడం ఇలాంటి లక్షణాలు కనిపించిన వారిని ఆశా వర్కర్లు,ఎఎన్‌ఎంలు గుర్తించి పిహెచ్‌సికి పంపాలన్నారు.ఈకార్యక్రమంలోస్కూల్ ప్రధానోపాధ్యాయులు గొల్లపల్లి యలీషా, ఉపాధ్యాయురాలు తోట సుభాషిణి,ఎఎన్‌ఎం చంద్రకళా,ఆశాకార్యకర్త సుభాషిణి పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రణాళిక తయారీపై శిక్షణా సమావేశం



**అల్లూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త:** అల్లూరు ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం అభివృద్ధి ప్రణాళికల తయారీపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ మృదుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. జిపిడిపి తయారీపై శిక్షణా తరగతులు రెండో రోజు నిర్వహించామన్నారు. అధికారులందరూ ధ్యానం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, ఎంపిడివో శ్రీదేవి, జి.సురేంద్రబాబు, గ్రామ పంచాయతీ అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

## తుఫాన్ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**సంగం డిసెంబర్ 8 ప్రభాతవార్త:** సంగం ఎంపిడిఒ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి ఆకస్మిక తనీఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రికార్డులు పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఆరాతీశారు.తుఫాన్ నేపద్యంలోజిల్లా మొత్తం అధికారులను అప్రమత్తం చేసినట్లు ఆయన తెలిపారు. తుపాన్‌సమయంలో పంచా యితీ అధికారులకు సెలవలు రద్దు చేసినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబుఆదేశాలతో తుపాన్‌ను ఎదుర్కునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పెన్నా తీర ప్రాంత ప్రజలు అప్రమత్త ంగా ఉండాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ గోపి,వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి.

## పోలీసుల దాడి- రూ.40వేలు స్వాధీనం



**వలేటివారిపాలెం డిశంబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని నూకవరం గ్రామశివార్లులో జరుగుతున్న పేకాటశిబిరంపై గురువారం వలేటివారిపాలెం ఎస్సై సుదర్శన్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు.9మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.40,260ల మేర నగదు స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజోపయోగకరమైన పనులుకు ప్రణాళికలు -ఎంపీపీ

**వలేటివారిపాలెం డిశంబరు 8, ప్రభాతవార్త:** ప్రజోపయోగకరమైన పనులను ప్రణాళికాబద్ధంగా ఎంపికచేయాలని స్థానిక ఎంపీపీ పి.మౌనిక అధికారులుకు, ప్రజాప్రతినిధులుకు సూచించారు .2023-24 ఏడాదికిగానూ జీపీడీపీ ప్రణాళిలను సిద్ధం చేయునిమి త్తం స్థానికసంస్థల ప్రతినిధులుకు గురువారం శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రఫీక్ అహ్మద్ అధ్యక్షతన వెలుగు కార్యా లయంలో జరిగిన ఈ శిక్షణాకార్యక్రమంలో స్థానిక ఎంపీపీ మౌనిక ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి సాధించెందకు అవసరమైన అంశాలను ప్రణాళికలలో పొందుపరచాలని సూచించారు.ఎంపీడీవో పర్యవేక్షణలో ఫ్రంట్ లైన్ వర్కర్స్‌తోపాటు సిబ ్బంది అంతా ఆయా శాఖలకు సంబంధించిన వివరాలను సర్వేచేయాలని సూచించారు. సదరు ప్రణాళిక మేర ఎంపిక చేసిన అంశాల అమలు ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ కె.సుమంత్, వ్యవసాయ అధికారి హేమంత భరత్ కుమార్, ఏపీవో బాషా,డాక్టర్ శ్రీనివాసరావు,పీఆర్ ఏఈ గోపిచం ద్రరెడ్డితోపాటు వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు ఎంపీటీసీలు,సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు జనసేన వరాహ వాహనం సిద్ధం

**కావలి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలలో తమ సత్తా చాటిచెప్పేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ వరాహ వాహనాన్ని సిద్ధం చేశారని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. జనసేన రథానికి 'వరాహ' పేరును పవన్‌కళ్యాణ్ పెట్టారన్నారు. విష్ణువు యొక్క పది ప్రధాన అవతరాలైన దశావతారాలలో వరాహ అవతారం ప్రధానంగా వుందన్నారు. అసురుడు హిరణ్యాక్షుడు భూమిని దొంగిలించి దాటిపెట్టినప్పుడు భూమిని రక్షించేందుకు విష్ణువు వరాహుడుగా అవతారం ఎత్తి అసురుడ్ని సంహరించారన్నారు. భూమి అయిన భూదేవిని విశ్వంలో తన స్థానానికి పంపించారన్నారు. అందుచేత రానున్న ఎన్నికలలో భూకబ్జాదారులైన రాక్షసుల పాలన నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను, భూమిని కాపాడేందుకు ఈ వరాహ రథంలో ఎన్నికలనే రణరంగంలో పవన్‌కళ్యాణ్ వైసిపిని చిత్తుచిత్తుగా ఓడించి సియం గద్దెనెక్కుతారన్నారు.జనసైనికులు ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన తెలిపారు.

## ధాన్యసేకరణ కేంద్రంకు భూమిపూజ

**వలేటివారిపాలెం డిశంబరు 8 ప్రభాతవార్త:** రైతు ఉత్పత్తుల నిల్వనిమిత్తం ధాన్యసేకరణ కేంద్రభవన నిర్మాణానికి శుకృవారం వలేటివారిపాలెంలో కందుకూరు శాసన సభ్యులు ఎం.మహీధర్‌రెడ్డి భూమిపూజ నిర్వహించనున్నారు.స్థానిక వెలుగు కార్యాలయ ప్రాంగణంలో ఉదయం 10గం॥లకు నెల్లూరు జిల్లా డీఆర్‌డిఏ ప్రాజక్టు డైరక్టర్ సాంబశివరావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా పాల్గొననున్నట్లు వెలుగు సంస్థ ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డితో పాటు మండల వైసీపీ నేతలు తెలిపారు.ఈ మేరకు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా వారు కోరుతున్నారు.రైతులు ఉత్పత్తి చేస్తున్న పంటనిల్వలుకు సరియైన గిడ్డంగి సౌకర్యంలేక ఈ ప్రాంత రైతులు ఇబ్బంది పడుతున్నారు.దీంతో గిట్టుబాటు ధర రాకుండానే పంట ఉత్పత్తులను తెగనమ్ముకుంటున్నారు.అనేక కష్టనష్టాలకు గురై పండించిన పంట ఉత్పత్తులు దళారుల పరమవుతుండడంతో ఆవేదన చెందుతునారు.ఈ నేపద్యంలో స్థానిక శాసనసభ్యులు చొరవతో ఈ కలెక్షన్ సెంటర్ భవన నిర్మాణానికి మార్గం సుగమమమైంది.సుమారు రూ.15లక్షలతో నిర్మించనున్నారు.ఈ మేరకు శుకృవారం భూమిపూజా కార్యక్రమం ఏర్పాటు చేస్తుండడంతో వ్యవసాయసలహాసంఘం నేత అనుమోలు లక్ష్మీనరసింహంతోపాటు పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గేమ్స్ పోటీల్లో సెంచరీ పాయింట్లు సాధించిన కావలి జవహర్ భారతి



**కావలి రూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త** విక్రమ సింహపురి యూనివర్శిటీ క్రీడా చరిత్రలో మొట్టమొదటి సారిగా అంతర్ కళాశాలల బాలుర గేమ్స్ పోటీలలో కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల వంద పాయింట్లు సాధించి చరిత్ర సృష్టించడం జరిగిందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి తెలియజేశారు. బాలుర విభాగంలో వాలీబాల్, హ్యాండ్‌బాల్, టెన్నీస్ డబుల్స్, టేబుల్ టెన్నీస్ సింగిల్స్, డబుల్స్, ఫుట్‌బాల్, ఖోఖో, బాస్కెట్‌బాల్, బ్యాట్‌మెంటన్‌లలో విన్నర్స్‌గా నిలవడం జరిగిందని తెలిపారు. బాల్‌బ్యాడ్మింటన్, టెన్నీస్ సింగిల్స్‌లో రన్నర్స్‌గా నిలిచి వంద పాయింట్లు సాధించారన్నారు. బాలికల విభాగంలో టేబుల్ టెన్నీస్ సింగిల్స్‌లో విన్నర్స్‌గా, టేబుల్ టెన్నీస్ డబుల్స్, బాస్కెట్‌బాల్,వాలీబాల్, టెన్నీస్, చెస్ నందు రన్నర్స్‌గా నిలిచి 35 పాయింట్లు సాధించారన్నారు. వివిస్ యూనివర్శిటీ అంతర్‌కళాశాలల క్రీడా పోటీలలో భాగంగా నెల 9, 10వ తేదిలలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల నందు అథ్లెటిక్ మీట్ ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. యూనివర్శిటీ టీం సెలక్షన్ కూడా జరుగుతుందన్నారు. 10వ తేది మధ్యాహ్నం 12 గంటలకు వివిస్‌యు స్విమ్మింగ్ టీమ్ సెలక్షన్స్, మధ్యాహ్నం 2 గంటలకు రెజ్లింగ్ టీమ్ సెలక్షన్స్ జరుగుతాయన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన క్రీడాకారులను, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్‌రెడ్డిని విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యంనాయుడు, సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. మాల్యాద్రిలు అభినందనలు తెలియజేశారు.

## గ్రామాభివృద్ధికి ప్రణాళికబద్దమైన కృషి అవసరం




**కోవూరు,డిసెంబరు 8 ప్రభాతవార్త :** గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృదిద్ధి పథంలో పయనించాలంటే ఒక ప్రణాళి కబద్దమైన సమిష్టి కృషి అవసరమని జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు గ్రామాభివృద్ధి ప్రాణాళికలపై ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ముందుగా ప్రాధాన్యత అంశాలను గుర్తించి వాటికి ఆమోదం తెలిపి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే రానున్నఆర్థిక సంవత్సరంలో వీటికి సంబంధించి నిధులు విడుదల కావడమే కాకుండా ఒక ప్రణాళికాబద్దంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో అనేక పథకాలు రూపొందించడం జరిగిందన్నారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు పలు శాఖల అధికారులకు ఇస్తున్న ఈ శిక్షణా కార్యక్రమాన్నివారు పూరిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఒక ప్రణాళికాబద్దమైన అభివృద్ధి గ్రామ స్థాయిలో అవసరమన్నారు. జిల్లా రిసోర్స్ పర్సన్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి మొత్తం సుస్థిరాభివృద్ధికి 17 అంశాలను రూపొందించిందని, అందులో 9 అంశాలను గ్రామస్థాయిలో ఎంపిక చేసుకుని వాటిలోని ప్రాధాన్యత అంశాలను అమలు చేసేలా పంచాయతీ పాలకవర్గాలు చొరవ తీసుకోవాలన్నారు.ఇ ఒకా ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, ఎంపీపీ టి. పార్వతి, ఉపాధ్యక్షుడు ఎస్ నరసింహులురెడ్డి,జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, పలు సూచనలు చేశారు.

## వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట





**కోవూరు,డిసెంబరు 8 ప్రభాతవార్త :** కోవూరులోని పోలేరమ్మ వీ ధిలో వెలసిఉన్న మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో గురు వారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని సాంప్రదాయ బ ద్దంగా రుత్వికుల పర్యవేక్షణలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో రుత్వికులు శ్రీకాంతాచార్యుల పర్యవేక్షణలో విశ్వక్సే నఆరాధన,పుణ్యాహవాచనం, శిఖర ప్రతి ష్ట, కుంభాభిషేకం,పూర్ణాహుతి కార్యక్రమాలను అత్యంత భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ కోదండరామ స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు,సంపూ ర్ణమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచాలి



**కోవూరు,డిసెంబరు 8 ప్రభాతవార్త :** వ్యవసాయంలో వస్తున్ననూతన మార్పులకు అనుగుణంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులు ప్రత్యేక దృష్టి సారించేలా వలంటీర్లు తగు చొరవ తీసుకోవాలని డీపీఎం రవిచంద్ర తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతుభరోసా కేంద్రంలో గురువారం కోవూరు, కొడవలూరు, బుచ్చి సంగం మండలాలకు సంబంధించిన ఐసీఆర్‌పీలు , ఐబీ వలంటీర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఏ విధంగా చేయాలి దాని వలన ఏయే ఉపయోగాలు ఉన్నాయో రైతులకు పూర్తిస్థాయిలో వివరించేలా ఐబీ వలంటీర్లు తగు చొరవ తీసుకోవాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాల పరిధిలో న్యూట్రీషియన్ గార్డెన్ వేయించి దానిని మోడల్‌గా తయారు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులు పొలాల గట్టుల మీద మొక్కజొన్న, బంతి, బెండ గింజలు, ఆకుకూరలు వేసేలావారిలో అవగాహన పెంచాలన్నారు. ఎన్ఎఫ్ఏ రవితేజ, ఐబీ కోఆర్డీనేటర్ జగపతి, ఎన్ఎఫ్ఎంటీ పి. పుష్పరాజ్యం , తదితరులు ఉన్నారు.

## వైభవంగా సహస్ర దీపాలంకరణ సేవ

**కోవూరు,డిసెంబరు 8 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్లఓ వెలసి ఉన్న మల్లికార్జునస్వామి దేవస్థానంలో గురువారం మార్గశిర పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రాత:కాలమునే స్వామివారికి అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఇటీవల నూతనంగా నిర్మించిన సహస్ర దీప మండపంలో సహస్ర దీపాలంకరణ సేవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకుఉభయకర్తలుగా అత్తిపల్లి పవన్‌కుమార్‌రెడ్డి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి కుటుంభ సభ్యులు వ్యవహరించారు.

## సంబరాలు చేసుకున్న బీజేపీ నేతలు



**నెల్లూరు డిసెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించిన సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్ అధ్యక్షతన ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు. అందులో భాగంగా తొలుత ఆ కార్యాలయ ప్రాంగణంలో భారీ ఎత్తున బాణాసంచా పేల్చించి, ఒకరికి ఒకరు మిఠాయిలను తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి.ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్, ఆంజనేయరెడ్డిలు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ, ప్రధాని నరేంద్రమోదీ, గుజరాత్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యానాద్‌లు ప్రజలకు, దేశానికి చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకునే గుజరాత్‌లో జరిగిన ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో తమ పార్టీ విజయం సాధించడం జరిగిందన్నారు. ఎప్పుడు లేనివిధంగా ఈ ఎన్నికల్లో గుజరాత్‌లో ఏడోసారి అధికారంలోకి వచ్చి చరిత్రను తిరగ రాసి, తిరుగు లేని మెజార్టీతో తమపార్టీ ఈసారి గెలుపొందడం జరిగిందన్నారు. గుజరాతే కాక మోదీ దేశాభ్యున్నతికి చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. ఆయన చేస్తున్న పనులతో నేడు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ కీర్తి ప్రతిష్టలు మారుమోగుతున్నాయని వివరించారు. బీజేపీ సేవలతోనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతోందని, అది ఎంతమాత్రం అతిశయోక్తి కాదన్నారు. అందుకు నిదర్శనం జరిగిన ఎన్నికలే అని వారు అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కూడా బీజేపీ విజయం సాధించాలని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం.విజయకుమార్, నరసింహులునాయుడు, పణిరాజు, పంది.మస్తానయ్యగౌడ్, మొగరాల.సురేష్, కరణం.భాస్కర్, మండ్ల.ఈశ్వరయ్య, అశోక్‌నాయుడు, మారుబోయిన.శ్రీనివాసులుగౌడ్, ప్రవీణ్‌కుమార్, కుడుముల.గిరికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కళాప్రపూర్ణ బిరుదును స్వీకరించిన బ్రహ్మశ్రీ మాచవరం




**కావలి రూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త** తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సంస్థ 10వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందించిన వా రికి జాతీయ పురస్కారాలను ప్రధానంచేసింది. తెలంగాణా రాష్ట్రం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో కావలి పట్టణానికి చెందిన కావలి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ మాచవరం గౌరీశంకర్‌కు కళాప్రపూర్ణ బిరుదు, గోల్డ్ మెడల్‌ను తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవ స్థాపకులు, చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు.కావలి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు బ్రహ్మశ్రీ మాచవరంను అభినందించారు.

## వివిధ పనులను పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న రోడ్ల నిర్మాణాల, డ్రైను కాలువల అభివృద్ధి పనులను కమిషనర్ డి.హరిత అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ముందుగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా స్థానిక మూలాపేట, రామయ్యబడి సమీపంలోని వీధుల్లో, వెంగళ్‌రావునగర్ ప్రాంతంలోని వివిధ వీధుల్లో జరుగుతున్న రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. కరెంటు ఆఫీసు కూడలిలోని నగరపాలక సంస్థ రూపొందించిన విగ్రహాల ఐల్యాండ్‌కు మరమ్మతులు చేసి, పెయింటింగ్ పనులను చేపట్టాలని పేర్కొన్నారు. బుజబుజ నెల్లూరు ప్రాంతంలో జరుగుతున్న డ్రైను కాలువల అభివృద్ధి పనులను కూడా పరిశీలించిన త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక కొత్తూరు శ్రామిక నగర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని కమిషనర్ సందర్శించి కేంద్రంలో అందుతున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఉత్తమ వైద్య సేవలు అందించాలని కమిషనర్ వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దు... ప్రత్యర్థుల ఉచ్చులో పడవద్దు...



నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 8, ప్రభాతవార్త: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులు మనకు మెండుగా ఉన్నాయని, ప్రత్యర్థుల కుట్రలు, కుతంత్రాలు, రెచ్చగొట్టే ప్రసంగాలు భరించలేకుంటే న్యాయ పోరా టాలు చేద్దామే తప్ప ఎటువంటి పరిస్థితిలో రెచ్చగొట్టినా రెచ్చి పోవద్దు... ప్ర త్యర్థుల ఉచ్చులో పడవద్దని నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోబి .లాషులకు, మిత్రులకు, అభిమానులకు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచించారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనతో నడిచే నాయకులు, కార్యకర్తల, పార్టీలకి అతీతంగా తనని ఇష్టపడే వారికి, శ్రేయోభిలాషులకు ఆయన బహిరంగంగా కొన్ని అభ్యర్థనలు, సూచనలు జారీ చేశారు. రూరల్ నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులు మనకు పూర్తిగా ఉన్నాయని, ప్రజల అభిమానం చాలా ఉందని, ఏ సర్వేలు చేసినా నెల్లూరు రూరల్ ఫలితం మనకు అనుకూలంగా, ఏకపక్షంగా వస్తుందని, దీనిని చూసి ఓర్వలేని, తట్టుకోలేని, సహించలేని, తనను రాజకీయంగా, వ్యక్తిగతంగా వ్యతిరేకించే కొంతమంది నాయకులు రకరకాలుగా కుట్రలు, కుతంత్రాలు చేస్తూ రెచ్చగొట్టే ప్రసంగాలతో, అభ్యంతరకర సోషల్ మీడియా పోస్టింగులతో మనల్ని రెచ్చగొట్టాలని చూస్తున్నారని వివరించారు. ఆఖరుకు తన కుటుంబ సభ్యుల మీద కూడా సోషల్ మీడియా పోస్టింగులతో అనుచిత వ్యాఖ్యలు చేసే పరిస్థితికి వచ్చారని, రోజు రోజుకు మనపై పెరుగుతున్న ప్రజాభిమానాన్ని చూసి రాజకీయ ప్రత్యర్థ వ్యక్తులు రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా రెచ్చగొట్టే ప్రసంగాలు, అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలు తన కుటుంబ సభ్యులపై సహితం చేస్తారని, దానిని చూచి నేను గాని, నా వెంట నడిచే నాయకులు కానీ, కార్యకర్తలు కాని, శ్రేయోభిలాషులు గాని రెచ్చిపోతే దానిని బూచిగా చూపించి ప్రజల్లో మనల్ని పలుచన చేయాలని చూస్తారని చెప్పారు. వారి కుట్రలు, కుతంత్రాల ఉచ్చులో పడవద్దని, దేనికీ అభ్యంతరకర సోషల్ మీడియా పోస్టింగులకి, కామెంట్లు కూడా పెట్టవద్దని మరోసారి నాయకులను, కార్యకర్తలను, శ్రేయోభిలాషులను రెండు చేతులు జోడించి అభ్యర్థించారు. తమను రాజకీయంగా ఎదుర్కోలేని ప్రత్యర్థుల వ్యక్తులు చేసే కుట్రల్ని, కుతంత్రాలని ఏ విధంగా ప్రజల అండతో ఎదుర్కోవాలని తమకు బాగా తెలుసునని, ప్రజల ఆశీస్సులతో చెప్పాల్సిన రోజు చెప్పాల్సిన చోట చెప్పాల్సిన సమాధానం ప్రజలే చెబుతారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, తన శ్రేయోభిలాషులు ఈ కుట్రలు, కుతంత్రాలు, కుయుక్తులకు లోను కాకుండా నిరంతరం ప్రజల్లో ఉండి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం, అభివృద్ధి కార్యక్రమాల సాధన, సంక్షేమ పథకాల అందజేత మీద దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరారు. రాజకీయ ప్రత్యర్థులు తన మీద అక్కసుతో ఓర్వలేక తనను రాజకీయంగా, వ్యక్తిగతంగా వ్యతిరేకించే వ్యక్తుల ఆగడాలు భరించలేని పరిస్థితి వస్తే రెచ్చగొట్టే ప్రసంగాలతో అనుచిత వ్యాఖ్యలతో అభ్యంతరకర సోషల్ మీడియా పోస్టింగులతో ఓర్వలేని పనులు చేస్తున్న వారి ఉచ్చులో పడవద్దన్నారు.

## పర్యాటక రంగంపై విద్యార్థులకు అవగాహన



**నెల్లూరు టౌన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని దర్గామిట్ట బారాషహీద్ దర్గాప్రాంగణం స్వర్ణాల చెరువులను విద్యార్థులు సందర్శించి వివిధ అంశాలపై అవగాహన కల్పించుకున్నారు. నెల్లూరు జిల్లా మైనారిటీల గురుకుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి విహార యాత్రలో భాగంగా బారాషహీద్ దర్గాను సందర్శించారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహనాధికారి బి.చిరంజీవి, జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి, ఎస్.కనకదుర్గ భవాని, ఎపిడిసి డివిఎం ఎ.సాంబశివారెడ్డి ఈ విహార యాత్రలో పాల్గొన్నారు. టూరిజం బోటు షికారు, బారాషహీద్ దర్గా, స్వర్ణాల చెరువు, విద్యార్థులు పర్యాటక రంగంపై విద్యా ఉత్తీర్ణతపై అవగాహన కల్పించారు. జిల్లా మైనారిటీ సంక్షేమ మరియు జిల్లా టూరిజం శాఖ అధికారి ఎస్.కనకదుర్గ భవాని విద్యార్థులకు ఇక్కడి ముఖ్యాంశాలను వివరించారు.

## ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్‌కు ఓటు హక్కు కల్పించాలి



**నెల్లూరు టౌన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** అర్హత కలిగిన ప్రతి ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఓటు హక్కు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని కోరింది. నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాటుబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ 2016 నుంచి 2022 నవంబరు 1 లోపల హైస్కూల్ స్థాయిలో ఏ యజమాన్యపు పాఠశాలలోనైనా మూడు సంవత్సరాలు బోధన అనుభవం కలిగిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. బోధన అనుభవం ఒకే పాఠశాలలో లేకపోయినప్పటికీ ఇతర పాఠశాలల్లోనూ ఉన్నప్పటికీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు అవకాశం కల్పించాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్లు, పండిట్, లైబ్రేరియన్‌లకు కూడా ఓటు హక్కు పొందేందుకు వీలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు పొందేందుకు ప్రైవేటు ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో యాజమాన్యాల నుంచి సర్వీస్ సర్టిఫికేట్స్, విద్యార్హత సర్టిఫికేట్స్ ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేందుకు అవకాశం కల్పించాలని కోరారు. 420 పాఠశాలల్లో పని చేస్తున్న సుమారు 3000 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు పొందే అర్హత కలిగి ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు ఉపాధ్యాయులు సర్వీస్ సర్టిఫికేట్స్ పైన డీఈవో కౌంటర్ సంతకంతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా బీఎల్‌వో, వీఆర్‌వో సంబంధిత అధికారులు విద్యకు, అనుభవానికి సంబంధించిన అర్హతలను వ్యక్తిగతంగా పరిశీలించి ప్రైవేటు ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. ప్రైవేటు ఉపాధ్యాయులు ఓటు హక్కు పొందే క్రమంలో కొన్ని సంఘాల అవాస్తవాలను ఫిర్యాదు చేస్తూ ఓటు హక్కుకు ఉపాధ్యాయులు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి అవాస్తవాలను ప్రేరేపిస్తున్న సంఘాల ప్రయత్నాలను పట్టించుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు షేక్ బాషా, షేక్ ఖాసిం, హరి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**సంగం డిసెంబర్ 8 ప్రభాతవార్త** సంగం సమీపంలో కండ్రిక బస్సు షెల్టర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది వుండడాన్ని పోలీసులు గుర్తించారు. సంగం ఎస్ఐ నాగార్జునరెడ్డి మృతదేహాన్ని పరిశీలించి పోస్టు మార్టరంకి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఇంటర్మీడియట్ కళాశాలల నిర్వాహకులతో ఆర్ఐవో సమీక్ష



**కావలి, డిసెంబరు 8 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ఇంటర్మీడియట్ కళాశాలల నిర్వాహకులతో ఆర్ఐవో టి.వరప్రసాద్ సమీక్ష నిర్వహించారు. కావలి జవహర్ భారతి జూనియర్ కళాశాలలో గురువారం కళాశాలల నిర్వాహకులతో ఆర్ఐవో సమీక్ష జరిపారు. ఇంటర్ ప్రాక్టికల్, పబ్లిక్ పరీక్షలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలపై ఆర్ఐవో అవగాహన కల్పించారు. పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్న వాటిని ఆయన తనిఖీ చేశారు. పలు సూచనలతో కూడిన హెచ్చరికలు చేశారుపరీక్షలకు సిద్ధంగావుండాలని తెలిపారు. ఆయన వెంట సూపరింటెండెం ట్ కె.రాజారెడ్డి, కొండయ్యలుపాల్గొన్నా రు. పట్టణంలోనిఇంటర్మీడియట్ కళాశా లల యాజమాన్యాలు,ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు

## అల్లూరు డిప్యూటీ తహశీల్దార్‌గా శ్యామన్‌బాబు



**అల్లూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త** అల్లూరు మండల డిప్యూటీ తహశీల్దార్‌గా శ్యామన్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆత్మకూరు ఆర్డీవో ఆఫీసులో పనిచేస్తున్న ఆయనను అల్లూరు డిప్యూటీ తహశీల్దార్‌గా నియమించారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... నెల్లూరు క్రైమ్, సంతపేట, దర్గామిట్ట,బారకాసు, కొండాపురం మండలంకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031